## యూనిట్ 3 14. అత్త బహుమతి

ఆ రోజు శీను పుట్టిన రోజు. వాళ్లమ్మ శీనుకు లడ్డూలు చేసిపెట్టింది. శీను కొత్త చొక్కా వేసుకున్నాడు. శీనువాళ్ల నాన్న బుట్టెడు బత్తాయి పళ్ళు, చాక్లెట్లు తెచ్చాడు. అమ్మ చేసిన లడ్డూలు ఇంట్లోవాళ్లకి పంచాడు. స్నేహితులకు, టీచర్లకు లడ్డూలు, పళ్ళు, చాక్లెట్లు ఇద్దామని పాఠశాలకు బయలుదేరాడు.



శీను స్కూలు చేరాడు. తన తరగతిలోని పిల్లలకు చాక్లెట్లు పంచాడు. టీచర్లకు ఒక లడ్డు, ఒక బత్తాయి పండు ఇచ్చాడు. తన స్నేహితులు కొంతమంది కబడ్డీ ఆడుతుంటే అక్కడికి వెళ్లాడు. వాళ్లకి కూడా చాక్లెట్లు ఇచ్చాడు. అందరూ శీనుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పారు.

శీను ఇంటికి తిరిగి వచ్చాడు. శీను వాళ్ళ అత్త ఒక క్రికెట్ బ్యాట్ శీనుకు బహుమతిగా ఇచ్చింది. శీనుకు వాళ్ళ బాబాయ్ అద్దాలపెట్టెలో ఉన్న ఆంజనేయస్వామి బొమ్మను కానుకగా ఇచ్చాడు. శీను చుట్టుపక్కల ఉన్న పిల్లలందరూ సాయంత్రం శీను ఇంటికి వచ్చారు. శీను కేక్ కోసి అందరికీ పంచాడు. ఆ రోజంతా చాలా ఆనందంగా గడిచింది. అన్నింటికన్నా అత్త ఇచ్చిన బహుమతి శీనుకు చాలా నచ్చింది.

© SCERT not to be republished



## ఇవి చేయండి



### I వినండి - మాట్లాడండి



(అ) పాఠంలో ఉన్న చిత్రంలో ఎవరెవరున్నారు? వాళ్ళు ఏం మాట్లాడుకుంటున్నారు?


(ఆ) పాఠంలో ఉన్న చిత్రంలో అబ్బాయికి ఆమె ఏమి ఇస్తూ ఉంది? ఎందుకు ఇస్తూ ఉంది?

(ఇ) మీకు ఎవరైనా ఏదైనా వస్తువులు ఇస్తే మీరు ఏమి చేస్తారు?

(ఈ) కింది బొమ్మలు చూడండి. వాటిని గురించి మాట్లాడండి.


గుడ్డు



లడ్డు


గడ్డపార


తెడ్డు


నత్త



కత్తి


సుత్తి


కత్తెర


గద్ద


అద్దం


మద్దెల


ముద్దబంతి


కన్ను


జొన్నకంకి


దున్నపోతు



పన్నెండు

© SCERT not to be republished

## II చదవండి



**(అ) కింది పదాలను చదవండి.**



| | | | | |
|---|---|---|---|---|
| గడ్డ | గడ్డి | అత్త | కత్తి | కత్తెర |
| బిడ్డ | దొడ్డి | నత్త | సుత్తి | విత్తనాలు |
| అడ్డం | లడ్డు | చెత్త | నత్తి | ఉత్తరం |
| తెడ్డు | గుడ్డలు | గిత్త | తిత్తి | బత్తాయి |
| గొడ్డు | జిడ్డు | చిత్తుకాగితం | పత్తి | గుత్తివంకాయ |
| ఒడ్డాణం | బొడ్డు | మత్తు | అన్న | జొన్న |
| సుద్ద | పెద్ద | పొత్తు | నాన్న | గిన్నె |
| ముద్ద | హద్దు | ఎత్తు | చిన్న | సున్నం |
| ముద్దు | మద్దెల | మన్ను | కన్ను | పొన్నూరు |
| మొద్దు | ముద్దబంతి | వెన్న | వెన్ను | పన్నెండు |
| పెద్ద అద్దం | దుద్దులు | పన్ను | వెన్నెల | పెన్నానది |

© SCERT not to be republished

**(ఆ) కింది వాక్యాలను చదవండి.**

1. దర్జీ గుడ్డలను కత్తెరతో కత్తిరించాడు.
2. ముద్దులొలికే పాప అద్దాల పరికిణీ కట్టుకొని ఒడ్డాణం పెట్టింది.
3. పున్నమి వెన్నెల ఎంతో బాగుంటుంది.
4. అత్త అద్దంముందు కూర్చుని చెవిదుద్దులు పెట్టుకుంటూంది
5. నాన్న ఉత్తరం వేయడానికి పోస్టాఫీసుకు వెళ్లాడు.

**(ఇ) పాఠంలోని ' ్డ, ్ద, ్త, ్న ' ఒత్తు పదాలను గుర్తించి గీత గీయండి. అలాంటివి మరికొన్ని రాయండి.**

## III రాయండి



(అ) కింది ఒత్తు అక్షరాల గుణింతాలను చదవండి. రాయండి.

| | ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| డ | డ | డా | డి | డీ | డు | డూ | డె | డే | డై | డొ | డో | డౌ | డం |
| డ | డ్డ | డ్డా | | | | | | | | | | | |
| త | త | తా | తి | తీ | తు | తూ | తె | తే | తై | తొ | తో | తౌ | తం |
| త | త్త | త్తా | త్తి | | | | | | | | | | |
| ద | ద | దా | ది | దీ | దు | దూ | దె | దే | దై | దొ | దో | దౌ | దం |
| ద | ద్ద | | | | | | | | | | | | |
| న | న | నా | ని | నీ | ను | నూ | నె | నే | నై | నొ | నో | నౌ | నం |
| న | న్న | | | | | | | | | | | | |

© SCERT not to be republished

(ఆ) కింది పదాలకు సరైన ఒత్తును చేర్చి రాయండి. చదవండి.

ఉదా: అడం – అడ్డం　　పెదమిదె – పెద్దమిద్దె

బాతుగుడు –　　మదెలమోత –

నతనడక –　　పునమి వెనెల –

అతఉతరం –　　కనతలి –

(ఇ) కింది పదాలను చదవండి. గీత గీసిన అక్షరాల తేడాను గమనించండి.

సానం – స్నానం　　బోరు – బోర్డు

శబం – శబ్దం　　వార – వార్త

**ఈ) కింది పదాలను చదవండి.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్న | వార్త | మర్దన | ఆర్డరు | స్నానం | కీర్తన | గార్దభం | బార్డరు |
| స్నేహం | భర్త | శబ్దం | బోర్డు | ప్రయత్నం | ఆర్తి | గార్డు | రత్నాలు |
| నర్తన | కార్డు | పట్నం | పుస్తెలు | రాట్నం | పుస్తకం | వార్త | సూత్రం |

**(ఉ) కింది పేరా చదవండి. ఒత్తులు లోపించిన చోట ఒత్తులు ఉంచి తిరిగి రాయండి.**

మంథని గామం దగ్గర గోదావరి ఒడున రామాలయం ఉంది. ఆ దేవాలయంలో రాముడి పెళి జరుగుతుంది. చుటుపక్కల ఊళ నుండి ఎందరో వచ్చారు. పళు, పూలు పటుకొచ్చారు. రాముడి పెళి వైభవంగా జరిగింది.

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



**(అ) మీ వివరాలు చెప్పండి. రాయండి.**

నీ పేరు :

నువ్వు పుట్టిన తేది :

ఏ వారం :

ఏ నెల :

ఏ సంవత్సరం :

ఇప్పుడు నీ వయస్సు :

చదువుతున్న తరగతి :

అమ్మ పేరు :

నాన్న పేరు :

నీకిష్టమైన ఆట :

నీకిష్టమైన రంగు :


నీకిష్టమైన పువ్వు :

నీకిష్టమైన పండు :

© SCERT not to be republished

**(అ) కింది గేయం చదవండి. మీరూ పొడిగించండి. రాయండి.**

నాన్న అంగడికి పోయాడు
తీయటి బెల్లం తెచ్చాడు
అమ్మ పిండితో కలిపింది
బెల్లం కుడుములు చేసింది
అక్కకు, నాకు పెట్టింది
అన్నకు, చెల్లికి దాచింది
మామయ్య ఇంటికి వచ్చాడు
మామిడిపళ్ళు తెచ్చాడు
. . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . .



## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



**(అ) మీ స్నేహితుడి పుట్టిన రోజుకు శుభాకాంక్షలు ఏ ఏ భాషల్లో ఎలా తెలియజేస్తారో చెప్పండి.**

**(ఆ) మీ స్నేహితుల పేర్లు, వాళ్ళు పుట్టిన తేదీలు, వాళ్ళ వయస్సులు రాయండి.**

| స్నేహితురాలి / స్నేహితుడి పేరు | పుట్టిన తేదీ | వయస్సు |
|---|---|---|
| | | |



## నేనివి చేయగలనా?



1. పాఠంలో ఉన్న చిత్రాన్ని గురించి మాట్లాడగలను. కథను సొంతమాటల్లో చెప్పగలను. ఔను / కాదు
2. పాఠాన్ని ధారాళంగా చదవగలను. ్డ', ్ద', ్ఞ ్ట ఒత్తులున్న అక్షరాలు గల పదాలను గుర్తించగలను. ఔను / కాదు
3. ్డ', ్ద', ్ఞ ్ట ఒత్తులున్న అక్షరాలు గల పదాలను, చిన్న చిన్న వాక్యాలను చదవగలను, రాయగలను. ఔను / కాదు
4. ్డ', ్ద', ్ఞ ్ట ఒత్తులున్న అక్షరాలు గల పదాలను, వాక్యాలను చూడకుండా రాయగలను. ఔను / కాదు
5. గేయాన్ని పొడిగించి రాయగలను. ఔను / కాదు

© SCERT not to be republished

యూనిట్ 3

# షర్బత్

చదువు - ఆనందించు

సలీమా, కమల షర్బత్ చేయాలనుకున్నారు. సలీమా పంచదార, జగ్గుతో నీళ్లు, నిమ్మరసం తెచ్చింది.

కమల ఐస్‌ముక్కలు తెచ్చింది. నీళ్లలో నిమ్మరసం పోసి, పంచదార వేసి గరిటెతో బాగా కలిపారు. ఐస్‌ముక్కలు వేసి కరిగేవరకు ఆగారు.

షర్బత్‌ను గ్లాసుల్లో పోసుకొని తాగుతున్నారు. కమల చేతులు ఊపుతూ కబుర్లు చెబుతున్నది.

ఆమె గ్లాసుకు చెయ్యి తగిలి షర్బత్ కిందికి ఒలికింది.

"అయ్యో!" అని సలీమా తన గ్లాసులోని షర్బత్ కొంచెం ఇంకొక గ్లాసులోకి వంపి కమలకు ఇచ్చింది.

కమల కిందపడ్డ షర్బత్‌ను చూసింది. " అరే! మేఘంలా ఉందే!" అన్నది.

సలీమా దాన్ని చెరిపి సూర్యుడిలా చేసింది. కమల దాన్ని చేపలాగ, పువ్వులాగ, గాలిపటంలాగ చేసింది.

సలీమా దానికి తోక పెట్టాలంటూ కిందపడిన షర్బత్తును పొడుగ్గా లాగింది.

దీన్ని తమ స్నేహితురాలు మమతకు చూపాలనుకున్నారు. మమతను పిలుచుకురావడానికి వెళ్లారు.

నల్లపిల్లి వచ్చింది. కింద పడ్డ షర్బత్తును చూసింది. మొత్తం నాకేసింది. బుద్ధిగా మూలకు చేరింది.

సలీమా, కమల, మమత వచ్చారు. "అరే షర్బత్ ఏమైంది"దని చూశారు. మూలన ఉన్న నల్లపిల్లిని చూశారు.

విషయం అర్థమైంది. "అమ్మదొంగా!" అంటూ పిల్లిని చేతుల్లోకి తీసుకొన్నారు.

©SCERT not to be republished